
2 లో..

నీట్ పేపర్ లీకేజ్ నిందితులను కఠినంగా శిక్షించాలి

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 13 మే 2026 పేజీలు : 14


2 లో..

## పోక్సో కేసుపై బండి సంజయ్ రాజీనామా చేయాలి


2 లో..

## నాణ్యమైన ఎరువులు విత్తనాలనే రైతులకు విక్రయించాలి

# ప్రయివేట్ కొనుగోళ్లు బంద్ పెట్టండి ...

- సర్కార్ ధాన్యాన్ని కొనుగోలు చేయండి...!
- రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్
- జిల్లాలో ఇప్పటి వరకు 4.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- మరో 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం
- ఎస్పీతో కలిసి పలు మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు


2 లో..


7 లో..

## మామిడి విక్రయ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

నల్గొండలో రెండు రోజుల పాటు మామిడి విక్రయ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ప్రత్యేక తనిఖీలు

### రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం
# సేకరణ చేపట్టాలి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

7


### కులం పేరుతో దూషించినందుకు
# 11 ఏళ్ళు జైలు శిక్ష..

ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక సెషన్స్ కోర్టు సంచలన తీర్పు..
దళిత యువతిని ప్రేమ పేరుతో వేధించిన ఇద్దరికీ జైలు శిక్ష..
ప్రతి పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ.

9


# ప్రయివేట్ కొనుగోళ్లు బంద్ పెట్టండి ...

## సర్కార్ ధాన్యాన్ని కొనుగోలు చేయండి...!

## రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు

## – జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## జిల్లాలో ఇప్పటి వరకు 4.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

## మరో 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

## ఎస్పీ తో కలిసి పలు మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు







**మిర్యాలగూడ, మే 12,( ప్రజాజ్యోతి ):**

ప్రైవేట్ ధాన్యం కొనుగోళ్ళను పక్కన పెట్టి, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలోని రైస్ మిల్లుల్లో జరుగుతున్న ధాన్యం దిగుమతుల ప్రక్రియను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రబీ ధాన్యం సేకరణలో మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో జాప్యం జరుగుతుందని వచ్చిన వార్తల నేపథ్యంలో మిర్యాలగూడలోని వాగ్దేవి, మహేశ్వరి, తదితర రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా మిల్లులకు వచ్చిన ప్రభుత్వ ప్రైవేటు ధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ధాన్యం దిగుమతుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యంపై మిల్లర్ల తీరుపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు చేరుకున్న ధాన్యం లారీలను ఎట్టి పరిస్థితుల్లోనూ 12 గంటల్లోపు అన్ లోడ్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాబోయే 10 రోజుల పాటు ప్రైవేట్ ధాన్యం కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేయాలని, కేవలం ప్రభుత్వ ధాన్యం దిగుమతులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని మిల్లర్లను ఆదేశించారు. ప్రైవేట్ ధాన్యం వల్లనే ప్రభుత్వ ధాన్యం లారీలు మిల్లుల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆయన గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు సుమారు 4.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి కాగా, ఇంకా కొనుగోలు కేంద్రాల్లో మరో 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉన్నట్లు అంచనా వేస్తున్నామన్నారు.?వర్షాల సూచన ఉన్న నేపథ్యంలో,ధాన్యం దిగుమతుల్లో జాప్యం జరిగితే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.తక్షణమే దిగుమతులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర ప్రాంతాల నుండి ధాన్యం రాకుండా జిల్లా సరిహద్దుల వద్ద చెక్పోస్టులు ఏర్పాటు చేయాలని, వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల అధికారులతో బృందాన్ని ఏర్పాటు చేసి కట్టడి చేయాలని ఆదేశించారు.మిల్లుల వద్ద పోలీస్ కానిస్టేబుల్ ను ఏర్పాటుచేసి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. జిపిఓ ఇతర అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ధాన్యం దిగుమతిని చూడాలన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరి రైస్ మిల్లులో మిల్ గుమస్తా మాడుగుల పల్లి మండలానికి చెందిన రైతు నుండి డబ్బులు తీసుకున్నాడని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పూర్తిస్థాయి విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని మాడుగుల పల్లి తహసీల్దారును కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డీఎస్ఓ వెంకటేశం, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు ఉన్నారు.

# నీట్ పేపర్ లీకేజ్ నిందితులను కఠినంగా శిక్షించాలి

## – జాజుల లింగం గౌడ్ డిమాండ్

**మిర్యాలగూడ, మే 12,( ప్రజాజ్యోతి ):**

నీట్ పరీక్ష పేపర్ (యూజీ 2026) లీక్ చేసి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా మాట్లాడితూ డాక్టర్ కావాలనే ఆశతో మే 3న లక్షలాది మంది విద్యార్థులు నీట్ పరీక్షలు రాశారని,ఇప్పుడు ఆ పేపర్ లీక్ వల్ల పరీక్షలు రద్దు చేస్తున్నామని జాతీయ పరీక్ష సంస్థ ప్రకటించడంతో లక్షలాది మంది విద్యార్థుల బాధ వర్ణనాతీతం అన్నారు. రాజస్థాన్ లో జరిగిన పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ అమరవీరుల స్థూపం వద్ద ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. అత్యంత కట్టుదిట్టమైన పహారాలో ఉండాల్సిన పత్రాలు ఈ విధంగా సంతలో కూరగాయలు దొరికినట్లు పేపర్లు చేతులు మారడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.ఎన్నో ఆశలతో వేలకు వేల రూపాయలు ఖర్చుపెట్టి హాస్టల్లో ఉంటూ కోచింగ్ లు తీసుకొని రాత్రింబవళ్లు కష్టపడి చదివిన విద్యార్థుల శ్రమ వృధా అయినట్టేనని అన్నారు. పేపర్ లీకేజీవ్యవహారాన్ని సిబిఐ చేత ఎంక్వయిరీ చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు రాంబాబు, లవన్ కుమార్ వెంకటయ్య,సతీష్, వెంకటేష్, నవీన్, సందీప్ ప్రదీప్,గౌతమ్,శిల్ప, అశ్విని,స్వాతి,లావణ్య సునీత సరస్వతి కుమారి మౌనిక వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసుపై బండి సంజయ్ రాజీనామా చేయాలి

## – మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి

## మైనర్ బాలిక ఘటనపై బీఆర్ఎస్ ఆగ్రహం

## ధాన్యం కొనుగోలు వేగవంతం చెయ్యాలి

**భూదాన్ పోచంపల్లి, మే 12 (ప్రజాజ్యోతి)**

పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై నమోదైన పోక్సో కేసుకు నైతిక బాధ్యత వహిస్తూ ఆయన తన ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మైనర్ బాలికపై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రభాకర్ రెడ్డి, నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భద్రత కల్పించాలని అన్నారు.అలాగే మండలంలోని ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, లేకపోతే రైతుల సమస్యలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో



బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ధర్మారెడ్డిపల్లి సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ బత్క లింగస్వామి యాదవ్, నాయకులు గుండు మధు, సామల మల్లారెడ్డి, నోముల మాధవరెడ్డి, మంగళపల్లి శ్రీహరి, కుడికాల బలరాం, కర్నాటి అంజమ్మ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నాణ్యమైన ఎరువులు విత్తనాలనే రైతులకు విక్రయించాలి

**హాలియా,మే12(ప్రజా జ్యోతి)**

రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలను విక్రయించాలి లేదంటే దుకాణదారులు డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనుముల మండల తహసిల్దార్ బి. రామచందర్ రావు మండల వ్యవసాయ అధికారి ఎం.వెంకన్న హెచ్చరించారు.మంగళవారం హాలియా పట్టణంలోని ఎరువులు పురుగుమందులు విత్తనాల దుకాణాలను టాస్క్ ఫోర్స్ అధికారులు వ్యవసాయ అధికారులతో కలసి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా గోడౌన్లలో నిల్వ చేసిన పత్తి విత్తనాల ప్యాకెట్లను స్టాక్ రికార్డులు,ఇన్వాయిస్ లను విత్తనాల నాణ్యత తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన కోరుకున్న విత్తనాలు,పెస్టిసైడ్స్ ఎరువులు ఇవ్వాలన్నారు. విత్తనాల క్రయవిక్రయాలలో అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు పెస్టిసైడ్స్ ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదులను తీసుకోవాలని ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ వ్యవసాయ అధికారులు ఉన్నారు.

# జన గణనకు ప్రజలు సహకరించాలి



**మోత్కూరు, మే 12 (ప్రజా జ్యోతి):**

జనగణన ప్రక్రియలో ప్రజలు కచ్చితమైన సమాచారం అందించి సహకరించాలని మోత్కూరు మండల తహసీల్దార్ పి. జ్యోతి, ఎంపీడీవో డి బాలాజీ లు కోరారు. మోత్కూర్ మండల పరిధిలోని ఆనాజిపురం గ్రామంలో మంగళవారం ఛార్జ్ ఆఫీసర్ హోదాలో తహసిల్దార్, అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్, ఎంపీడీవో బాలాజీతో కలిసి పర్యటించి కొనసాగుతున్న జనగణన సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సమాచార సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియ అత్యంత కీలక మైనదని, ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా, పారదర్శకంగా నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వం సేకరించే గణాంకాలు భవిష్యత్తు ప్రణాళికల రూప కల్పనకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వివరాల నమోదులో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలు తమ వద్దకు వచ్చే సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోగిర్ధవర్ సుమన్ , ఎంపీడీవో డి బాలాజీ నాయక్ తదితరులు ఉన్నారు.

# కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ శ్రీనివాసరెడ్డి

**కోదాడ టౌన్, మే 12 (ప్రజాజ్యోతి):**

కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మంగళవారం మధ్యాహ్నం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు ట్రాఫిక్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్ పనితీరును ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు.తనిఖీల్లో భాగంగా స్టేషన్‌లోని క్రైమ్ రికార్డులు, ఇతర కీలక దస్త్రాలను డిఎస్పీ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పద్ధతులను చూసి, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పర్యవేక్షించి, స్టేషన్ ఆవరణను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ట్రాఫిక్ సిబ్బందికి కేటాయించిన కిట్లను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. సిబ్బంది క్రమశిక్షణ, వేషధారణపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొంటున్న సాధకబాధకాలను అడిగి తెలుసుకున్న ఆయన, సమస్యల పరిష్కారానికి తగు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ట్రాఫిక్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పట్టణంలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ప్రజలతో మర్యాదగా ప్రవర్తిస్తూనే, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కోదాడ మండలంలో మిన్నంటిన 'మారుతి' నామస్మరణ

## అంజనీపుత్రుని జన్మదిన వేడుకల్లో పరవశించిన భక్తజనం

## ద్వారకుంట, రెడ్లకుంట, రామపురం గ్రామాల్లో వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**కోదాడ రూరల్,మే 12 (ప్రజాజ్యోతి):**

కోదాడ మండల వ్యాప్తంగా మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. పల్లె పల్లెనా హనుమాన్ నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి.

**ద్వారకుంటలో ఆధ్యాత్మిక చైతన్యం:**

కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట జాతీయ రహదారి పక్కన వెలసిన శ్రీ గురుదత్త ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి హనుమాన్



ఆశ్రమంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి పంచామృత అభిషేకాలు, ఆకుపూజలు, అర్చనలు జరిగాయి. భక్తులు సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేయడంతో ఆశ్రమ ప్రాంగణం భక్తిరసంలో మునిగిపోయింది. ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా భక్తుల సహకారంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, యువత ఈ మార్గంలో పయనించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో గురుస్వామి పత్తిపాక కృష్ణ, ఈలా రమణ, వల్లభనేని ఉమామహేశ్వరరావు, మండవ వెంకట శివప్రసాద్, మోదుగుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

**రెడ్లకుంటలో భక్తుల సందడి అన్నప్రసాద వితరణ:**

రెడ్లకుంట గ్రామంలోని జై వీరాంజనేయ స్వామి ఆలయం మంగళవారం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. స్వయంభూగా వెలిసిన స్వామివారిని దర్శించుకోవడానికి పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అలంకరణలు చేసి, మహామంగళహారతి నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. భక్తులు క్రమశిక్షణతో ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాధినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, కొల్లి అనిల్ కుమార్, కనగాల నాగేశ్వరావు, బండారు రమేష్, అంబటి రామారావు, మల్లెల వెంకటేశ్వరరావు (బాబు), వెంకటేశ్వరరావు, జ్యేష్ట రామారావు పాల్గొన్నారు.

**రామపురం క్రాస్ రోడ్‌లో పంచముఖ ఆంజనేయ స్వామి వేడుకలు:**

రామపురం క్రాస్ రోడ్ వద్ద ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయి. ఆలయ ప్రాంగణాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. భక్తుల భజనలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అల్సగాని భవాని-శరవేశ్వరావు మాట్లాడుతూ,గ్రామంలో ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మాజీ సర్పంచ్ ముంద్రా రంగారావు,





ఆలయ చైర్మన్ ముంద్రా రామారావు, నల్లపాటి ఆదినారాయణ, ముంద్రా రమేష్, నల్లపాటి నరసింహారావు, ముంద్రా శివరామకృష్ణ, నేలవెల్లి నారాయణ, ఆలయ పూజారి సాయి శర్మ, సుబ్బారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.?మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆంజనేయ స్వామి ఆలయాలు జై శ్రీరామ్.. జై హనుమాన్ నినాదాలతో మారుమోగాయి. గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# నాగార్జునకొండ మ్యూజియం సందర్శించిన తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**నాగార్జునసాగర్,మే,12 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ లోని నాగార్జునకొండ పురావస్తు ఐలాండ్ మ్యూజియాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. తెలంగాణ టూరిజం లాంచీ లో నాగార్జున కొండను చేరుకొని అక్కడ పురావస్తు మ్యూజియాన్ని సందర్శించారు.అనంతరం నాగార్జున కొండపై పునర్నిర్మించిన అశ్వమేధ యజ్ఞశాల,మహా స్థూపం,సింహాల విహారములను సందర్శించారు. నాగార్జునసాగర్ సందర్శనలో





భాగంగా నాగార్జునసాగర్ డ్యాం ను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్,నాగార్జునకొండ మ్యూజియం చారిత్రక విశేషాలను వివరించారు,వీరితోపాటు టూరిజం డి ఈ శ్రీనివాస్ రెడ్డి,బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర,హరిత విజయ విహార్ మేనేజర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# మదర్ డెయిరీ అభివృద్ధికి కీలక ఒప్పందం

## బీర్ల అయిలయ్య కృషితో మదర్ డెయిరికి భారీ ప్రోత్సాహం

## పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం -- విప్ బీర్ల అయిలయ్య

**ఆలేరు మే 12 ప్రజా జ్యోతి**



మదర్ డెయిరీ అభివృద్ధి మరియు పాడి రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు (చీణణదీ) మరియు మదర్ డెయిరీ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటీ శ్రీహరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య , పశుసంవర్ధక శాఖ కార్యదర్శి ఇలాంబర్తి , మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు, అలాగే చీణణదీ సంస్థకు చెందిన సీనియర్ జనరల్ మేనేజర్ డాక్టర్ శ్రీధర్ , సౌత్ రీజినల్ హెడ్ ఆర్మీ జకబ్ , డిప్యూటీ జనరల్ మేనేజర్ మహేష్ కుమార్ పాల్గొని విస్తృతంగా చర్చలు జరిపారు. అనంతరం పరస్పర సహకార ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటీ శ్రీహరి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ముఖ్య పాత్ర పోషించారు. వారి సమన్వయంతో పాడి రైతులకు మెరుగైన అవకాశాలు కల్పించడం, పాల ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేయడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదిరినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు అధికారులు మదర్ డెయిరీ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల చెక్కును మంత్రి వాకిటీ శ్రీహరి గారు మరియు విప్ బీర్ల అయిలయ్య గారి చేతుల మీదుగా మదర్ డెయిరీ ప్రతినిధులకు అందజేశారు. ఈ నిధులతో పాల సేకరణ కేంద్రాల విస్తరణ, శీతలీకరణ కేంద్రాల ఆధునీకరణ, రైతులకు సాంకేతిక సౌకర్యాల కల్పన, పాడి పరిశ్రమ విస్తరణ, అలాగే పెండింగ్‌లో ఉన్న రైతుల బిల్లుల చెల్లింపులు వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా పాడి రైతులకు ఆర్థికంగా మరింత లాభం చేకూరడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ

"తెలంగాణలో పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. పాడి రైతులు ఆర్థికంగా బలపడాలంటే పాల ఉత్పత్తి రంగాన్ని ఆధునికీకరించడం అత్యంత అవసరం. చీణణదీ మరియు మదర్ డెయిరీ మధ్య కుదిరిన ఈ ఒప్పందం రైతులకు ఎంతో మేలు చేస్తుంది. రైతులకు సమయానికి బిల్లులు చెల్లించడం, పాల సేకరణను పెంచడం, ఆధునిక సదుపాయాలు కల్పించడం ద్వారా పాడి రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి యువతకు కూడా ప్రయోజనం చేకూరుతుంది" అని పేర్కొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతుల ప్రత్యేక పూజలు





**మిర్యాలగూడ, మే 12,( ప్రజాజ్యోతి ):**

హనుమత్ జయంతి సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ ఆభయాంజనేయ స్వామి వారి దేవాలయాన్ని సతీసమేతంగా దర్శించుకున్నారు స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్ ), మాధవి దంపతులు. ఆలయ కమిటీ వారికి సాదరంగా స్వాగతం పలికారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాధ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ , కౌన్సిలర్ అబ్దుల్లా ,కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తనాలు ఎంఆర్పీ కంటే ఎక్కువకు విక్రయిస్తే చర్యలు తప్పవు - ఇంచార్జి ఎడిఎ ఋష్యేంద్రమణి

**మిర్యాలగూడ,మే 12, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలో ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు ఎమ్మార్పి ధరలకు విక్రయించాలని ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. ఋష్యేంద్రమణి . మంగళవారం పట్టణం, మండలంలోని పలు ఎరువుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేశారు. నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్(ఎన్డిసిఎంఎస్) గోదాము, మల్లిఖార్జున ఆగ్రో కెమికల్స్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాముల్లో ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. ఆయా గోదాముల్లో, దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు.



# భూముల రీ-సర్వే... సహకరించాలని కోరిన తహసిల్దార్ శ్రీనివాసరావు..

**నూతనకల్ ...మే 12 (ప్రజాజ్యోతి):**

భూముల రీసర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతులకు భూముల రీ సర్వే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియతో భూముల సరిహద్దులు




స్పష్టత పొందడంతో పాటు, పాత రికార్డుల్లో ఉన్న పొరపాట్లు సరిచేయబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు నిర్ధారించబడటమే కాకుండా, భూవివాదాలు తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. ప్రజలు రీ-సర్వే కార్యక్రమానికి సహకరించి, అవసరమైన పత్రాలు సమర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డుల అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ప్రకాష్, శైలజ, ఆర్ ఐ, జిపిఓ లు, గ్రామ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదోన్నతితో జనగాం డీఆర్డీఓగా ఆర్. భాస్కర్.. పోచంపల్లికి వీడ్కోలు

**భూదాన్ పోచంపల్లి, మే 12 (ప్రజాజ్యోతి) :**

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆర్. భాస్కర్ జనగాం జిల్లా డీఆర్డీఓగా పదోన్నతి పొందారు. జడ్పీ సీఈఓ ఆదేశాల మేరకు పోచంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ప్రస్తుత సూపరింటెండెంట్ ఎ. సత్యనారాయణ రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. అనంతరం భాస్కర్ మంగళవారం విధుల



నుండి విడుదలయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కలిసి భాస్కర్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సుల సేవలు వెలకట్టలేనివి

**నాగార్జునసాగర్,మే12 ప్రజా జ్యోతి**

వైద్య రంగంలో నర్సులు లేని సేవలను ఊహించలేమని,రోగి కోలుకోవడంలో వారి పాత్ర అత్యంత కీలకమని కమలానెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టరు హరికృష్ణ కొనియాడారు.మంగళవారం నాగార్జునసాగర్ ఏరియా కమల నెహ్రూ ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా





ఆసుపత్రి సూపర్డెంట్ హరికృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం ఆసుపత్రి సిబ్బందిని ఆయన అభినందించారు.తనతో పాటు సేవలో భాగస్వాములవు తున్న ఆర్ఎంఓ డాక్టరు భాను ప్రసాద్,నర్సింగ్ సూపర్డెంట్ సాలీనా మరియు ఇతర సిబ్బందిని పేరుపేరునా ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు, వైద్యులు వ్యాధిని గుర్తించి మందులు రాస్తారు,కానీ ఆ మందులు సరైన సమయానికి అందించి,రోగిని కంటికి రెప్పలా కాపాడేది నర్సులే.అందుకే మిమ్మల్ని ఆరోగ్య వ్యవస్థకు వెన్నుముక్క అని పిలుస్తాం,వ్యాధి నివారణలో డాక్టర్ల కంటే నర్సులే రోగికి ఎక్కువ సమయం అందుబాటులో ఉంటారు.వారి శ్రేయస్సు కోసం మీరు పడే తపన,చూపే చొరవ జబ్బును నయం చేయడంలో సగం బలాన్ని ఇస్తుంది.ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో మీరు చేస్తున్న కృషి వెలకట్టలేనిది.నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ నాడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఈ వృత్తికి గౌరవం తెచ్చారు.అదే స్ఫూర్తితో నేడు మన ఆసుపత్రి నర్సులు కూడా చిరునవ్వుతో రోగులకు సేవలందించడం అభినందనీ యం,అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెడ్ నర్సులు,పారామెడికల్ శానిటైజర్ మరియు ల్యాబ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.

# మండల పరిధిలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు..

**నూతనకల్, మే 12 (ప్రజా జ్యోతి):**


మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాలలో ఆంజనేయస్వామికి కుంకుమార్చన,పుష్పార్చన, పంచామృతాభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారాలను భాజా భజంత్రీల నడుమ ఉయ్యాలలు ఊగుతూ, భజనలు చేస్తూ,కోలాటాలు వేస్తూ ఊరేగింపును కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా హనుమాన్ జయంతి

**హాలియా,మే12(ప్రజా జ్యోతి)**

అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలను మంగళవారం హాలియా భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి 108 కళాశాలతో శతఘటన కళాశాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సుమతి దంపతులు సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు ఆలయంలో ప్రత్యేక హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. బుధవారం శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు,సాయంత్రం పురవీధుల్లో శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి,కాకునూరి నారాయణ గౌడ్,నిమ్మల లక్ష్మారెడ్డి, పేలపూడి బాలకృష్ణ,శైలజ, సుధాకర్ రెడ్డి,రేపాల వెంకన్న, పాండు నాయక్,సముద్రాల శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలి - అదనపు కలెక్టర్ భాస్కరరావు



**భూదాన్ పోచంపల్లి, మే 12 (ప్రజాజ్యోతి) :**

ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ సముదాయాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని జుబ్లాక్‌పల్లి గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ సముదాయాలను ఆయన ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సముదాయాల్లో తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, మురికికాలువల నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులను ఆయన పరిశీలించారు. నివాసితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో మురికినీరు నిల్వ ఉండటం, తాగునీటి సరఫరాలో అంతరాయం, వీధి దీపాల సమస్యలు ఉన్నట్లు స్థానికులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన భాస్కరరావు సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు కనీస అవసరాలైన తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మురికికాలువలను శు భ్రపరచడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందించిన ఇళ్లలో నివసించే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.2ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతరలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, మే 12,( ప్రజాజ్యోతి ):**

ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలకు జాతరలు ప్రతీకలు అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. మంగళవారం మండలంలోని తడకమళ్ళ గ్రామంలో లింగమంతుల స్వామి, సౌడమ్మ తల్లి జాతరలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర స్ఫూర్తి గా ప్రజలు ఐక్యంగా ఉండి గ్రామ అభివృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. గజ్జెల లాగులు ధరించి భేరి చప్పుల్ల నడుమ యాదవ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, మహిళలు సామూహిక బోనాలు సమర్పించారు. అనంతరం భక్తులు యాట మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుండు నరేందర్ గౌడ్, గ్రామ సర్పంచ్ మేక సైదులు, ఉపసర్పంచ్ కుసుమ సుదర్శన్ రెడ్డి, వార్డ్ సభ్యులు, యాదవ పెద్దలు, పాల్గొన్నారు.



# సీఎం ప్రోత్సాహం.. లక్ష రూపాయలు నగదు బహుమతి

నూతనకల్.. మే12 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా లక్ష రూపాయల నగదు బహుమతిని మండల పరిధిలోని మాచినపల్లి గ్రామానికి చెందిన పసునూటి నాగేశ్వర్,ఉమ దంపతుల రెండవ కూతురు పసునూటి సుమశ్రీ సోమవారం పొందారు. ఇటీవల విడుదల చేసిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో రాష్ట్ర ర్యాంక్ సాధించిన టాపర్లకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా జి జె సి రాష్ట్ర టాపర్లకు, ప్రిన్సిపాల్ లకు సన్మానం,నగదు బహుమతులు అందజేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 994 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్ గా నిలవడంతో వారికి ఈ బహుమతి లభించినట్లు వారు తెలిపారు.రాష్ట్ర ర్యాంకు సాధించిన టాపర్లకు ప్రభుత్వం తరఫున ఉన్నత విద్య కోసం ఈ ప్రోత్సాహక బహుమతిని అందజేసినట్లు వారు తెలిపారు. కాగా మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ చేతుల మీదుగా, జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా సన్మానం జరిగింది.గ్రామ వాసికి బహుమతి రావడం పట్ల గ్రామస్తులు హర్షం




వ్యక్తం చేయడంతోపాటు గ్రామంలో స్వీట్లు పంపిణీ చేసి సుమ శ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ర్యాంకు సాధించిన సుమ శ్రీ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఐపీఎస్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వారు తెలిపారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం



మోత్కూరు, మే 12 (ప్రజా జ్యోతి):

మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం చేశారు. బుధవారం నుంచి జరగబోయే సప్లమెంటరీ పరీక్షలకు పరీక్ష కేంద్రంలో అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉదయము 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సర ,మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని తెలిపారు. హాల్ టికెట్ నెంబర్లను సీరియల్ వారిగా తరగతి గదుల్లో వేశారు. 182 మంది విద్యార్థులు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాయనున్నారని ప్రిన్సిపాల్ చీఫ్ సూపరిండెండెంట్ ఆర్ రవీందర్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ సొల్లేటి వెంకటాచారి తెలిపారు. ప్రభుత్వ కళాశాల ఆవరణలో స్థానిక మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో చెత్తాచెదారం లేకుండా పారిశుద్ధ్య పనులను నిర్వహించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



ఆలేరు మే 12 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రం మండల తాసిల్దార్ ఆంజనేయులు ఆకస్మిక తానికి చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రం వద్ద నీళ్ల టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి అవకతవకులు జరగకుండా కొనుగోలు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణచంద్రరావు రైతులు తదితరులు పాల్గొన్నారు

# 15 రోజులలో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం: తహసిల్దార్ శ్రీనివాసరావు..

నూతనకల్.. మే 12 (ప్రజా జ్యోతి):

జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ ఆదేశాల ప్రకారం మండలంలోని 25 ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని 15 రోజులలో కొనుగోలు పూర్తి చేయనున్నట్లు మండల తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఎంపీడీవో సునీత, ఎస్సై నాగరాజు లతో కలిసి కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేసి దిగుమతి త్వరగా చేసుకొనుటకు మిల్లర్లతో మాట్లాడినట్లు వారు తెలిపారు. కాంటాలు పూర్తయిన ధాన్యమును వెంటనే మిల్లులకు తరలించుట,సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి లారీలను ఏర్పాటు



చేసినట్లు వారు తెలిపారు.దిర్శనపల్లి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం బిక్కుమల్ల చెక్పోస్ట్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,రైతులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రావణాసురుడు లాంటి కొడుకును కాపాడడానికి ప్రయత్నం చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లే !

మోత్కూరు, మే 12 (ప్రజా జ్యోతి):

రావణాసురుడు లాంటి కొడుకును కాపాడడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం లాంటిదేనని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిని ఉద్దేశించి మోత్కూరు మండలం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ నాయకులు వ్యాఖ్యానించారు. మంగళవారం మోత్కూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శ్రీను మాట్లాడారు. బండి సంజయ్ జైశ్రీరామంటూ రావణాసురుడు లాంటి కొడుకును కాపాడటానికి ప్రయత్నం చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లే అన్నారు. ఒక మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి లోబర్చుకొని లైంగికంగా దాడిచేస్తే అమ్మాయి కుటుంబం మాకు న్యాయం జరగాలని పోలీస్ స్టేషన్ లో పిర్యాదుచేస్తే ఫోక్సో కేసు పెట్టి వారం అవుతున్న భగీరథను అరెస్టు చేయకుండా కాలయాపన చేయడం అంటే కేసును నీరుగార్చే ప్రయత్నం చేసినట్లే అన్నారు. గతంలో ఇంతకన్నా చిన్న కేసులకే హంగామా చేసి వెంటనే అరెస్టు చేసిన రేవంత్ ప్రభుత్వం ఇప్పుడెందుకు మౌనం పాటిస్తుందో ప్రజలకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంద్ మాజీ అధ్యక్షులు కొండా సోంమల్లు, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మండల బి ఆర్ ఎస్ బి సి విభాగం అధ్యక్షులు పానుగుల్ల విష్ణుమూర్తి, బి ఆర్ ఎస్ నాయకులు మర్రి అనిల్ కుమార్, కూరెళ్ల పరమేష్, కూరెళ్ల రమేష్, పురుగుల మల్లయ్య, బందెల శ్రీను, పొన్నెబోయిన మచ్చగిరి, అన్నందాసు విద్యాసాగర్, రాజిరెడ్డి, కొంపెల్లి మల్లేష్ తదితరులు ఉన్నారు.



# మామిడి విక్రయ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

## నల్గొండలో రెండు రోజుల పాటు మామిడి విక్రయ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ప్రత్యేక తనిఖీలు

**నల్గొండ మే 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

వేసవి కాలంలో మామిడి పండ్ల విక్రయాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వినియోగదారుల ఆరోగ్య రక్షణ దృష్ట్యా నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని పలు మామిడి పండ్ల విక్రయ కేంద్రాలపై రెండు రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ ఎన్‌జీఎఫ్ ఫ్రూట్ కంపెనీ, మదీనా ఫ్రూట్ మర్చంట్స్, అమీర్ ఫ్రూట్స్, హీరా ఫ్రూట్స్‌తో పాటు రోడ్డు పక్కన వ్యాపారం నిర్వహిస్తున్న విక్రేతలను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా మామిడి పండ్ల మగ్గుదలకు వ్యాపారులు గోల్డ్ రైప్, ఎన్ రైప్ వంటి ఇథిలీన్ గ్యాస్ విడుదల చేసే సాచెట్లను వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ప్రతి 10 కిలోల మామిడి పండ్ల బ్యాచ్‌కు ప్లాస్టిక్ ట్రేల్లో ఇథిలీన్ సాచెట్లు ఉంచి నియంత్రిత పద్ధతిలో పండ్లను మగ్గిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలకు అనుగుణంగా ఇథిలీన్ వినియోగం అనుమతించబడిన విధానమని పేర్కొన్నారు. తనిఖీ చేసిన అన్ని వ్యాపారులు చెల్లుబాటు అయ్యే ఫుడ్ సేఫ్టీ లైసెన్సులతో వ్యాపారం నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది. ప్రజారోగ్యానికి హానికరమైన కాల్షియం కార్బైడ్ వినియోగం ఎక్కడా గుర్తించలేదని అధికారులు స్పష్టం చేశారు. కార్బైడ్ ద్వారా కృత్రిమంగా పండించిన పండ్లు ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని, అలాంటి పద్ధతులను పూర్తిగా నివారించాలని వ్యాపారులకు సూచించారు. అనుమానాస్పదంగా గుర్తించిన రెండు మామిడి పండ్ల నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించి ప్రయోగశాలకు పంపించారు. పండ్లను



సురక్షిత పద్ధతుల్లో మగ్గించడం, పరిశుభ్రత పాటించడం, వినియోగదారులకు నాణ్యమైన పండ్లు అందించడం వంటి అంశాలపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. ప్రజలు మామిడి పండ్లు కొనుగోలు చేసే సమయంలో పండ్ల సహజ రంగు, వాసన, నాణ్యతను పరిశీలించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు సూచించారు. సహజంగా మగ్గిన పండ్లకు సహజ వాసన ఉంటుందని, అసహజంగా ప్రకాశవంతమైన రంగులో కనిపించే పండ్లపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కాల్షియం కార్బైడ్ ఉపయోగించి మగ్గించిన పండ్లు ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు. ఎక్కడైనా కార్బైడ్ వినియోగం జరుగుతున్నట్లు గుర్తించినా వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.



# 10 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం

## ఇద్దరు నిందితుల అరెస్టు, రిమాండ్ కు తరలింపు

చిట్యాల మే 12(ప్రజాజ్యోతి ప్రతినిధి): పలు జిల్లాలలో వరుస దొంగతనాలతో కలకలం రేపుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను చిట్యాల పోలీసులు ఎట్టకేలకు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్దనుండి సుమారు 10 లక్షల రూపాయల



విలువైన దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి వెల్లడించారు. డి.ఎస్.పి కేసు వివరాలను తెలియజేస్తూ తరచూ దొంగ దానాలకు పాల్పడుతున్న నిందితుల్లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కండ్లకోయ గ్రామానికి చెందిన నీలపు నీలయ్య (26), సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు ప్రాంతానికి చెందిన ?బత్తిని నరేష్ అలియాస్ లప్పీ నరేష్ చిట్యాల పోలీసులకు పట్టుబడ్డారు నిందితులు ?గతంలో వాహన చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నారని తెలిపారు. వీరు చర్లపల్లి జైలుకు వెళ్లిన నీలయ్య, నరేష్‌లకు అక్కడ పరిచయం ఏర్పడింది. విడుదలైన తర్వాత వీరిద్దరూ కలిసి పటాన్ చెరువులో ఒక గదిని అద్దెకు తీసుకుని ముఠాగా ఏర్పడి దొంగతనాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్, మేడ్చల్, దుండిగల్, అమీన్‌పూర్, సంగారెడ్డి మరియు చిట్యాల ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాల హ్యాండిల్





లాకులు విరగ్గొట్టి చోరీ పాల్పడుతున్నారని తెలిపారు.. వాహనాలే కాకుండా తాళం వేసిన ఇళ్లు, దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు. నిందితుల నుండి ?06 మోటార్ సైకిళ్లు, ?ఆలయంలో దొంగిలించిన దుర్గాదేవి, సింహం పంచలోహ విగ్రహాలు, ?సుమారు 5 గ్రాముల బంగారు వస్తువులు, స్మార్ట్ టీవీ, ల, లెనోవా ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ కే. శివరాం రెడ్డి హెచ్చరించారు. ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రాంతాల్లో పార్క్ చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కేసును ఛేదించిన సీఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ రవికుమార్ మరియు పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 12(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.మంగళవారం నాగారం, జాజిరెడ్డి గూడెం, తిరుమలగిరి మండలాల్లోని తిమ్మాపురం, ఇటూరు, తొండ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.అనంతరం నాగారం, తిరుమలగిరి పరిధిలోని వాసవి రైస్ ఇండస్ట్రీ, ఏఎస్ఆర్ రైస్ ఇండస్ట్రీ , సోమేశ్వర రైస్ ఇండస్ట్రీ మిల్లులను సందర్శించి, ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడింగ్ చేయాలని, మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో ఝాన్సీ, తిరుమలగిరి తహశీల్దార్ కంట్లమయ్య, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# అనర్హులకు వడ్డెర కార్పొరేషన్ బాధ్యతలు

నగరికల్. ప్రజా జ్యోతి ...మే 12

కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షదాయకమని, అయితే..వడ్డెర హక్కుల సాధన కోసం పని చేయని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఏ మాత్రం కృషి చేయని వ్యక్తులకు చైర్మన్, బాధ్యతలు అప్పగించడం సమంజసం కాదని తెలంగాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కోడిదెల అంజయ్య అన్నారు. వడ్డెర కులస్తుల క్షేత్ర స్థాయి స్థితిగతుల పై అవగాహన లేని వ్యక్తులకు అవకాశం ఇవ్వడం వల్ల జాతి పురోగతి అనుకున్న స్థాయిలో జరగదన్నారు. మంగళవారం రోజు నకిరేకల్ పట్టణంలో తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్టు సభ్యులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. వడ్డెర సంఘం పెద్దలు, ముఖ్యుల నుండి అభిప్రాయ సేకరణ జరపకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తమకు ఆవేదన కలిగించిందన్నారు. గుంజ రేణుక, బాధ్యతలు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం లాభం చేకూరదన్నారు. కాంగ్రెస్ నే నమ్ముకొని ముందుకు సాగుతున్న నిఖార్సైన వడ్డెరలకు అవకాశం దిశగా అడుగులు వేయాలని, తాజా నియామకం పై కాంగ్రెస్ పార్టీ పెద్దలు పునరాలోచించాలని సూచించారు.కార్యక్రమంలో గొలుసుల శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర స్వయం సహాయ కార్యదర్శి కోడదల నరసింహ తెలంగాణ రాష్ట్ర యూత్ గౌరవ అధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ అధ్యక్షుడు పల్లపు. నగేష్, వడ్డెర సంఘం నాయకులు కుంచం ఉపేందర్ కొడదల వీరబాబు కుంచం మహేష్ కుంచం ఆకార మహేష్ కొడదల శీను గారు మరియు నకరికల్లు నియోజకవర్గం వడ్డెర నాయకులు ,తదితరులు పాల్గొన్నారు..



# ప్రాణాలను కాపాడడంలో నర్సులపాత్ర కీలకం..

## డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ.

## నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు..

## ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు..

## నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నర్సుల సేవలు మరువలేనివి..






నల్గొండ మే 12,

(ప్రజా జ్యోతి): నల్గొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ, నర్సింగ్ అధికారులతో కలిసి ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నర్సులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సులు అందించే సేవలు ఎంతో గొప్పవని, ప్రాణాలను కాపాడడంలో వారి పాత్ర కీలకమని అన్నారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ చేసిన సేవలకు గుర్తుగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. నేటి తరం నర్సులు ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు సేవలు అందించాలని కోరారు. నర్సింగ్ సేవలు లేకుండా ఏ ఆసుపత్రి కూడా సమర్ధవంతంగా నడవదని పేర్కొన్నారు. ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి నర్సింగ్ ఆఫీసర్లుగా గుర్తింపు కల్పించిందని, వివిధ విభాగాల్లో వారి సేవలను బలోపేతం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నగేష్, ఆర్ఎంఓ చంద్రశేఖర్, నర్సింగ్ సూపరింటెండెంట్లు నీలాబాయి, సుజాత, రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

## -ద్విచక్రవాహనం డీవైడర్ ని ఢీకొని





నిడమానూరు,మే12(ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదంలో కన్నెబోయిన గణేష్ (29) దుర్మరణం చెందిన సంఘటన నిడమానూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలోని మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం నిడమానూరు గ్రామానికి చెందిన కన్నెబోయిన గణేష్ (29)ముకుందాపురం గ్రామంలోని రేఖ వెంకటరమణ ఫంక్షన్ హాల్ కి వెళ్లి ఫంక్షన్ చూసుకొని తిరిగి నిడమనూర్ కి బైక్ పై వెళ్లే క్రమంలో ముకుందాపురం గ్రామం ఎన్ హెచ్-167 మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి డీవైడర్ ని ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలైయ్యాయి.ప్రమాదంలో గాయాపడిన గణేష్ ను మెరుగైన వైద్యం కోసం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి కి తీసుకువెళ్ళే క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు.మృతుడికి భార్య ఉన్నట్లు సమాచారం నిడమానూరు ఎస్ ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## మిల్లుల వద్ద అన్ లోడింగ్ వేగవంతానికి చర్యలు

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 12 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లపై మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అకాల వర్షాల ముప్పును దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.సూర్యాపేట జిల్లాలో ఈ సీజన్‌లో 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అంచనా వేయగా, సోమవారం వరకు 2 లక్షల మెట్రిక్ టన్నులను విజయవంతంగా సేకరించామని తెలిపారు.నిరంతర పర్యవేక్షణ, అధికారులతో ప్రతిరోజూ సమీక్షలు నిర్వహించడం వల్లనే ఇంత పెద్ద మొత్తంలో సేకరణ సాధ్యమైందని పేర్కొన్నారు.మిల్లుల వద్ద అన్ లోడింగ్ ప్రక్రియ నెమ్మదించడంపై అసహనం వ్యక్తం చేశారు.ముఖ్యంగా హమాలీల కొరత వల్ల అన్ లోడింగ్ ఆలస్యమవుతుందని, దీని వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను రెండింతలు పెంచి, మూడు షిఫ్టుల్లో పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు.ధాన్యం దిగుమతి చేసుకోవడంలో నిర్లక్ష్యం వహించే మిల్లర్లపై చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ప్రైవేట్, అదనపు గోదాములను అద్దెకు తీసుకుని ధాన్యాన్ని నిల్వ చేయాలని సూచించారు.ధాన్యం తరలింపు కోసం ప్రస్తుతం ఉన్న 670 లారీలు సరిపోవడం లేదని, అదనపు లారీలు, డీసీఎంలను ఏర్పాటు చేసేందుకు పోలీస్, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.కొనుగోలు కేంద్రం నుండి మిల్లుకు 5 కిలోమీటర్ల లోపు దూరం ఉంటే, లారీల కోసం వేచి చూడకుండా ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద గన్నీ బ్యాగులు, హమాలీలు అందుబాటులో ఉండేలా



తహసీల్దార్లు, మండల అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మిల్లు వద్ద అన్ లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించడానికి ఒక ఇంచార్జ్ అధికారిని నియమించాలని సూచించారు.అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పని చేసి రైతులకు న్యాయం చేయాలని, క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కె.నరసింహ, అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, జిల్లా పరిషత్ సీఈవో శిరీష,డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎస్ఓ మోహన్ బాబు, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిసిఓ ప్రవీణ్ కుమార్, డిఎమ్ఓ నాగేశ్వర్ శర్మ, సివిల్ సప్లై డీఎం శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అతివేగం కారణంగా మరో బైక్ ప్రమాదం

## రెండు బైక్ ఎదురెదురుగా ఢీకొనడంతో వ్యక్తి మృతి

మునుగోడు, మే, 12, (ప్రజా జ్యోతి)

మునుగోడు మండలం కేంద్రంలో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుండె వెంకన్న, తండ్రి రాములు, వయసు 55 సంవత్సరాలు అనే వ్యక్తి నిన్న అనగా తేదీ సాయంత్రం సమయంలో మునుగోడు నుండి తమగ్రామం రామకిష్టపురం వెళ్తుండగా మార్గమధ్యలో కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల వద్దకు వెళ్లేసరికి అతనికి ఎదురుగా రాంగ్ రూట్లో కళ్లెం కోటయ్య అనే వ్యక్తి అతని యొక్క యూనికాన్ బైకును అతివేగంగా హజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి సదరు గుండె వెంకన్నకు టక్కర్ ఇవ్వగా, తలకు తీవ్రంగా గాయములు కాగా, వెంటనే చికిత్స కోసంనల్గొండలోని ఐకాన్ హాస్పిటల్ తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం ఐదు గంటల సమయంలో మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న మృతిని కుమారుడు దినేష్ మునుగోడు పిఎస్ నందు ఫిర్యాదు చేయగా, సదరు కళ్లెం కోటయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై ఇరుగు రవి



# కులం పేరుతో దూషించినందుకు 11 ఏళ్ళ జైలు శిక్ష..

## ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక సెషన్స్ కోర్టు సంచలన తీర్పు..

## దళిత యువతిని ప్రేమ పేరుతో వేధించిన ఇద్దరికీ జైలు శిక్ష..

## ప్రతి పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ.

**నల్లగొండ మే 12, (ప్రజా జ్యోతి)**

: ప్రేమ పేరుతో మోసం చేసి, దళిత యువతిని వేధించిన ఇద్దరికీ జైలు శిక్ష పడింది. తప్పు చేస్తే కాలం వెంటాడు తుందనడానికి నల్లగొండ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు వెలువరించిన తీర్పు నిదర్శనంగా నిలుస్తుంది. చట్టం శిక్షిస్తుందని నిరూపిస్తూ పదమూడేళ్ల క్రితం నాటి ఒక అమానుష ఘటన పై నల్లగొండ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక సెషన్స్ మంగళవారం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. ప్రేమ పేరుతో వంచించి, కులం పేరుతో దూషించిన నిందితులకు కోర్టు కఠిన కారాగార శిక్షల ను ఖరారు చేసింది. కోర్టు తీర్పు అనుగుణంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించిన పూర్వపరాలు ఇలా ఉన్నాయి. 2013 లో చందంపేట మండలం గన్నెర్లపల్లికి చెందిన నక్క పర్వతాలు, డిండి మండలానికి చెందిన ఓయువతిని పెళ్లి చేసు కుంటానని నమ్మించి మోసం చేశాడు. తీరా బాధితురాలు పెళ్లి ప్రస్తావన తెచ్చేసరికి, పర్వతాలు మరియు అతని అత్త నీలం సత్తమ్మ కలిసి ఆమె కులాన్ని కించపరుస్తూ, తీవ్రంగా దూషించి పెళ్లికి నిరాకరించారు. సుదీర్ఘ విచారణ అనంతరం కోర్టు నిందితులకు భారీ శిక్షలను విధించింది. నిందితుడు నక్క పర్వతాలుకు వేర్వేరు సెక్షన్ల కింద కలిపి మొత్తం 11 ఏళ్ల జైలు శిక్షతో పాటు మరియు రూ.5వేలు జరిమానా విధించబడింది. అదే సమయంలో నిందితురాలు , నీలం సత్తమ్మకు 5 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3వేలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో రెండు నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.అయితే కోర్టు ఆదేశాల ప్రకారం ఈ శిక్షలన్నీ ఏకకాలంలో అమలు కానున్నాయి. ఇదిలా ఉండగా బాధితురాలికి న్యాయం చేకూర్చడంలో కీలక పాత్రపోషించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. నరసింహతో పాటు దర్యాప్తులో అప్పటి డిండి ఎస్సై ఎం.రామాంజనేయులు మాజీ దేవరకొండ ఎస్డిపిఓ కె. మనోహర్, హెడ్ కానిస్టేబుల్ కె. కృష్ణన్, కానిస్టేబుల్ పి.లింగయ్య బాధితులకు భరోసా ఇచ్చేలా, నేరస్తుల్లో వణుకు పుట్టించేలా




ఈతీర్పు ఉంది. సాక్ష్యాధారాలను పకడ్బందీగా సమర్పించిన ప్రతి అధికారికి ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందనలు తెలిపారు. ప్రస్తుతం డిండి పోలీస్ స్టేషన్ బాధ్యతలను ఎస్ హెచ్ ఓ బాలకృష్ణ, సి.ఐ కె. బీసన్న మరియు దేవరకొండ ఎస్డీపిఓ ఎం.వి. శ్రీనివాస్ పర్యవేక్షిస్తున్న వారికి కూడా అభినందనలు తెలిపారు. కాలం గడిచినా న్యాయం గెలుస్తుందని, బలహీన వర్గాలపై వేధింపులకు పాల్పడితే శిక్ష తప్పదని ఈ తీర్పు మరో సారి స్పష్టం చేసిందని పేర్కొన్నారు.

# పాఠశాలల పునర్వైభవానికి నడుం బిగించాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 12(ప్రజాజ్యోతి):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాలల దత్తత కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు,దాతలు భారీగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ వినూత్న అవకాశాన్ని కల్పించిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట మండలం పిల్లలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ నందు ఎనోబుల్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి ఆర్థిక సహాయంతో పాఠశాలలో మరమ్మతులు, సుందరీకరణ పనులు, స్టీమ్ ల్యాబ ఏర్పాటు, విద్యార్థులకు కావాల్సిన క్రీడా సామాగ్రి అందజేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, తాగునీరు, మరుగుదొడ్లు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని వివరించారు. పాఠశాలల అభివృద్ధి కోసం వెచ్చించే ప్రతి రూపాయికి పూర్తి పారదర్శకత ఉంటుందని, అభివృద్ధి పనులను దాతలే స్వయంగా పర్యవేక్షించవచ్చుని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు, మెరుగైన వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు.ఈ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందని పేర్కొన్నారు. తాము ఎదిగిన మూలాలను మర్చిపోకుండా, చదువుకున్న పాఠశాలకు తిరిగి ఏదైనా చేయాలనే తపన ప్రతి పూర్వ విద్యార్థిలో ఉండాలని, మన ఊరి బడిని మనమే బాగు చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి ఉపాధ్యాయులను విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, హెడ్ మాస్టర్ జనార్ధన్, తహసిల్దార్ కృష్ణయ్య ,జిఐసి ప్రతినిధులు శ్వేత, శుభధ, ఎనోబుల్




ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు శారద,జయరాజ్ మెహతా, శ్రావణ్ జైస్వాల్, వార్డ్ కౌన్సిలర్ నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సోమమ్మ, ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# బండి భగీరథ్ దిష్టిబొమ్మ దగ్ధం

## పోక్సో నిందితుడుగా ఉన్న బండి బహిరత్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

## బండి సంజయ్ రాజీనామా చేయాలి

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈరోజు విద్యార్థి, మహిళా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించి, పోక్సో కేసులో నిందితుడిగా ఎఫ్ఐఆర్ నమోదైన బండి భగీరథ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల అభిషేక్ భాను, ఆముదాల రంజిత్ రెడ్డి, ఏఐడి డబ్ల్యు ఏ జిల్లా ఉపాధ్యక్షురాలు జాలిగప్ప శిరీష మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్టాలు పేద ప్రజలకేనా..? అధికార పార్టీల వాళ్లకు ప్రత్యేక రాజ్యాంగమా..?” అని ప్రశ్నించారు.సామాన్య యువకుడిపై కేసు నమోదైతే గంటల్లో అరెస్ట్ చేసే పోలీసులు అధికార పార్టీకి చెందిన వారిపై మాత్రం ఎందుకు మౌనం వహిస్తున్నారని మండిపడ్డారు. పోక్సో వంటి అత్యంత సున్నితమైన కేసుల్లో కూడా రాజకీయ ప్రభావం పనిచేస్తే ప్రజలు చట్టంపై నమ్మకం ఎలా పెంచుకుంటారని ప్రశ్నించారు. “మహిళల గౌరవం గురించి సభల్లో ఉపన్యాసాలు ఇచ్చే బీజేపీ నాయకత్వం... ఇలాంటి ఘటనలపై ఎందుకు నోరు మెదపడం లేదు..?” అని నిలదీశారు.బీజేపీ మౌనం దేనికి సంకేతంమహిళలపై జరుగుతున్న అన్యాయాల విషయంలో స్పందించని నాయకత్వం సమాజానికి ఏ సందేశం ఇస్తోంది.అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజలు మహిళల గౌరవాన్ని కాపాడే సంస్కృతిని నమ్ముతారని అధికార అహంకారంతో కేసులను మేనేజ్ చేసే రాజకీయాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ అంగీకరించదన్నారు.మైనర్ బాలిక కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించి, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా వేగవంతమైన విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పోక్సో కేసు నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి. బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి.మైనర్ బాలిక కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించాలి.రాజకీయ ఒత్తిళ్లు లేకుండా వేగవంతమైన విచారణ జరపాలి.మహిళలపై నేరాల విషయంలో అధికార పార్టీలకు ప్రత్యేకరక్షణఇవ్వకూ డదు.అధికార మదంతో చట్టాన్ని తొక్కేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు.బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రజా పోరాటం ఆగదు!తెలంగాణ గడ్డపై మహిళల గౌరవాన్ని అవమానించే రాజకీయాలకు చోటు లేదు!” కార్యక్రమంలో అయిత్వ జిల్లా నాయకురాలు బాలమణి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నవదీప్,హర్షవర్ధన్,కిరణ్,ఉత్తేజ్, కృష్ణ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభకు ఎమ్మెల్యే యెన్నం ప్రశంసలు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో హన్వాడ మండలం కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు సి. చరణ్ కుమార్ (473), డి. విజయలక్ష్మి (468), డి. రాకేష్ (452), ఎన్. అక్షయ (443), పి. కార్తిక్ (431)లను అభినందించి మెమొంటోలు అందజేశారు.